ఈనాడు
epaper.eenadu.net

# ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక

**వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే:** వరంగల్ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా అండర్-16 బాలుర క్రికెట్ జట్టును ఎంపిక చేసినట్లు కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం వరంగల్ దేశాయిపేట సీకేఎం కళాశాల మైదానంలో ఎంపిక పోటీలు జరిగాయి. సుమారు 150 మంది క్రీడాకారులు హాజరయ్యారు. బౌలింగ్, బ్యాటింగ్‌లో ప్రతిభ కనబరిచిన 20 మందిని కమిటీ సభ్యులు ఎంపిక చేశారు. ఎంపికైన జట్టు హైదరాబాద్ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ మొదటి వారంలో జరిగే ఇంటర్ స్కూల్, కాలేజియేట్ పోటీల్లో పాల్గొంటుంది. కార్యక్రమంలో అధ్యక్షులు ప్రవీణ్‌గౌడ్, కమిటీ సభ్యులు మట్టెడ కుమార్, అఫ్జల్, గోవింద్‌సింగ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**జట్టు వివరాలు:** నితీష్, పార్థిబన్, రంగరావు, రాజా చరణ్, లక్ష్మణ్, రాంచరణ్, రిషిక్, అవినాష్, రాము, దయానంద్, జోయల్, మణిదీప్, సాయిచరణ్, అర్జున్, ముస్తాఫా హుస్సేన్, స్టాండ్‌బై-నవదీప్, విఘ్నేశ్వర్, శివచరణ్, ధనుష్, ఫినహాస్.



ఎంపికైన క్రీడాకారులతో వరంగల్ క్రికెట్ సంఘం ప్రతినిధులు

Date : 22/10/2022 EditionName : TELANGANA( WARANGAL ) PageNo :